సంపుటి: 1 | సంచిక: 253 | పేజీలు: 6 | వెల: 2/- https://yaadharthavaadhi.in బుధవారం, 12 ఏప్రిల్ 2023

Circulated in: Hyderabad, Siddipet, Sircilla, Khammam, Karimnagar, Nizamabad, Jangaon, Warangal, Mahaboobnagar, Kurnool, Vijayawada, Rajahmundry, Vizag

# బీజేపీలో చేరితే కేసులు మాఫీ?

## ప్రజాస్వామ్యంలోని మూడు స్తంభాలను ధ్వంసం చేస్తున్న మోడీ: సోనియా

**చర్చ లేకుండా 45 లక్షల కోట్ల బడ్జెట్ ఆమోదం**

**విపక్ష నేతలపైనే ఈడీ, సీబీఐ కేసులు**

**బీజేపీపై తీవ్ర విమర్శలు గుప్పించిన సోనియా గాంధీ**

న్యూ ఢిల్లీ,ఏప్రిల్ 11 (యదార్థవాది) : ప్రధాని నరేంద్ర మోదీ లక్ష్యంగా కాంగ్రెస్ నేత సోనియా గాంధీ తీవ్ర విమర్శలు గుప్పించారు. ప్రజాస్వామ్య మూల స్తంభాలను కేంద్ర ప్రభుత్వం కూలదోస్తోందని మండిపడ్డారు. మొత్తం దేశ సమస్యలను పరిష్కరించడానే వీరుతో ఓ వార్తా పత్రిక నిర్వహించిన ముఖాముఖిలో మోదీ సర్కార్‌పై సోనియా విరుచుకుపడ్డారు. కీలక సమస్యలు, సున్నిత అంశాలను పదిలిచేయడం లేదా ఘాటైన పద ప్రయోగాలతో ఆయా అంశాల నుంచి పక్కకు తప్పుకోవడం మోదీ ప్రకటనలు ప్రమఖుటం చేస్తోయని సోనియా మండిపడ్డారు.ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం ప్రజాస్వామ్య వ్యవస్థలోని మూడు స్తంభాలను ధ్వంసం చేస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. నిరుద్యోగం, ధరల పెరుగుదల, సామాజిక అంశాలు, అదానీ కుంభకోణం, బడ్జెట్ వంటి అంశాలపై చర్చను మరుగునపడేసేందుకు, విపక్షం గొంతు నొక్కేందుకు ప్రభుత్వం పార్లమెంట్ సమావేశాలను అడ్డుకోవడం దారుణమని ఆమె మండిపడ్డారు. విపక్షాలు సమైక్యంగా ప్రభుత్వంపై పోరాడుతుండటంతోనే విపక్షాన్ని నిలువరించేందుకు కేంద్రం అసాధారణ చర్యలతో ప్రతిపక్షాల గొంతు నొక్కుతోందని దుయ్యబట్టారు. లోక్‌సభ ఎంపీగా రాహుల్ గాంధీపై అనర్హత వేటుతో పాటు ఆయన నివాసంలోని కొంత భాగాన్ని పార్లమెంట్ రికార్డుల నుంచి తొలగించడాన్ని సోనియా ప్రస్తావించారు.

## మంత్రి కేటీఆర్‌తో ఆదిత్య ఠాక్రే భేటీ

హైదరాబాద్,ఏప్రిల్ 11 (యదార్థవాది) తెలంగాణ ఐటీశాఖ మంత్రి కేటీఆర్ తో మహారాష్ట్ర మాజీ మంత్రి అదిత్య ఠాక్రే భేటీ అయ్యారు. హైదరాబాద్ లో టీహబ్ కు వెళ్లిన ఆయన దేశాభివృద్ధిపై పలు అంశాల ను కేటీఆర్‌తో పంచుకున్నారు. అలాగే టీహబ్ ప్రత్యేకతను, దాని వివరాలను అదిత్య ఠాక్రేకు కేటీఆర్ వివరించారు. టీ హబ్ పనితీరు, ప్రోత్సహకాల విషయాలను కూడా ఠాక్రే అడిగి తెలుసుకున్నారు. అక్కడి కేంద్ర ప్రభుత్వం పనితీరు, జాతీయ

మిగతా 2లో..

# లీకు వీరుడు కేసీఆరే..

## పేపర్ లీకులో ఆధారాలు చూపుతా: ఆర్ఎస్ ప్రవీణ్

హైదరాబాద్,ఏప్రిల్ 11 (యదార్థవాది) టీఎస్‌పీఎస్ పేపర్ లీక్ పై సుమోటో కోర్టు సుమోటింగ్ జడ్జితో విచారణ జరిపించాలి టీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ డిమాండ్ చేశారు. మంగళవారం హైదరాబాద్ లోని లిబ్ నుఖ్ నగర్ లో ఏర్పాటు చేసిన నిరుద్యోగ భేరీసా కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. సర్వర్ కమిషన్ పేపర్‌ను వ్యాపారంగా మార్చి అమ్ముకున్నారని ఆరోపించారు. సీఎం కేసీఆర్ దమ్ముంటే, ఆమరవీరుల స్థూపం దగ్గరకు రావాలి, తాను పేపర్ లీక్‌కు సంబంధించిన ఆధారాలతో వస్తానని ప్రవీణ్ కుమార్ సవాల్ చేశారు. గ్రూప్ 1కు సంబంధించిన ఆన్సర్ షీట్‌లను వెంటనే బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కేసులో నిరుద్యోగులకు న్యాయం జరిగే వరకు తమ పోరాటం కొనసాగుతుందని హెచ్చరించారు.

ఉన్న ఫలాన బోర్డును ప్రశ్నార్థక చేయకుండా పరీక్షలు నిర్వహించడం సాధ్యం కాదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగులను మళ్లీ మళ్లీ మోసం చేస్తోందని మండిపడ్డారు. తెలంగాణ ప్రజలు, నిరుద్యోగులు మరో పోరాటానికి సిద్ధం కావాల్సిన అవసరం ఉందన్నారు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్. ముఖ్యమంత్రి కేసీఆర్ పేపర్ లీక్ పై ఎందుకు స్పందించడంలేదని ప్రశ్నించారు. ఈ వ్యవహారంలో ముఖ్యమంత్రే దోషి అని ఆరోపించారు. ఈ కేసును సీబీఐతో ఎక్స్‌ట్రీ చేయించాలి లేదా సుమోటో కోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ చేయించాలని డిమాండ్ చేశారు. ఈ కేసులో నిరుద్యోగులకు న్యాయం జరిగే వరకు తమ పోరాటం కొనసాగుతుందని హెచ్చరించారు.

## కార్పొరేటర్ భర్తపై ఎమ్మెల్యే దాడి..?

- అంబర్ పేట జీహెచ్ఎస్ పార్టీలో రచ్చకెక్కిన విభేదాలు
- పూల్ జయంతి సందర్భంగా అంతు చూస్తానని హెచ్చరించుకున్న నేతలు
- అభివృద్ధికి సహకరించాల్సిన ఎమ్మెల్యే దాడులు చేయడం సిగ్గుచేటు
- గొల్కొండ డివిజన్ కార్పొరేటర్ లావణ్య

2లో..

## నిరూపిస్తే రాజీనామా!

### బండి సంజయ్ ఆరోపణలపై సీపీ రంగనాథ్

వరంగల్,ఏప్రిల్ 11 (యదార్థవాది) పదో తరగతి పేపర్ మాల్ ప్రాక్టీస్ కేసులో ఇరుక్కున్నామనే ఉక్రోషంతో బీజేపీ నేతలు తనపై ఆరోపణలు చేస్తున్నారని వరంగల్ సీపీ రంగనాథ్ అన్నారు. ఇంతకాలం చేయని ఆరోపణలు ఇపుడే ఎందుకు చేస్తున్నారని ప్రశ్నించారు. తనపై చేసిన ఆరోపణలకు నవ్వాలో ఏడ్వాలో అర్థం కావడం

మిగతా 2లో..

# అదానీ కోసమే విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ

- విశాఖ ఉక్కు ప్రైవేటీకరణలో భారీ కుట్ర
- బైలదిల్లా కోసం విశాఖను నష్టాల్లోకి నెట్టారు
- బయ్యారం ఉక్కు సాధ్యం కాదని నివేదిక ఇచ్చారు
- విభజన హామీల్లో కడప, బయ్యారంలను విస్మరించారు
- ఆత్మీయ అదానీ కోసం మోడీ వ్యాపార ఎత్తులు
- దమ్ముంటే బైలదిల్లా ఒప్పందాలు రద్దు చేయాలి
- తెలుగు రాష్ట్రాల ప్రయోజనాల కోసమే విశాఖ స్టడీ
- మీడియా సమావేశంలో మంత్రి కెటిఆర్

హైదరాబాద్,ఏప్రిల్ 11(యదార్థవాది): విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ వ్యవహారంలో భారీ కుట్ర దాగి ఉందని మంత్రి కేటీఆర్ ఆరోపించారు. తన మిత్రుడు అదానీకి లబ్ధి చేకూర్చేలా మోడీ వ్యవహారం నడుపుతున్నారని, తమేకు కేంద్రం కుట్ర చేస్తోందని మంత్రి కేటీఆర్ విమర్శించారు. మంగళవారం ఆయన ఇక్కడ మంతంరి సత్యవతి రథితరులతో కసలి మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వరంగ సంస్థలను కాపాడుకోవాల్సిన అవసరం ఉందని,

మిగతా 2లో..

# లైంగిక వేధింపుల తోనే వివేకా హత్య!

- సునీల్ యాదవ్ తల్లిని లైంగికంగా వేధించిన వివేకా
- అందుకే సునీల్ యాదవే హత్య చేశాడు
- కోర్టుకు వివరాలు వెల్లడించిన భాస్కర్ రెడ్డి న్యాయవాది
- విచారణ 13కు వాయిదా వేసిన హైకోర్టు

2లో..

## విశాఖ ఉక్కు... తెలుగు ప్రజల సెంటిమెంట్

సజ్జల రామకృష్ణారెడ్డి వెల్లడి

అమరావతి,ఏప్రిల్ 11 (యదార్థవాది) విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ కోసం సీఎం జగన్ నిర్మాణాత్మక ప్రతిపాదనలు చేశారని

మిగతా 2లో..

## ఐదు లక్షల కోట్ల అప్పు ఉన్నోళ్లు.... విశాఖ ఉక్కును కాపాడుతారా?

- స్టీల్ ప్లాంట్ పై మాట్లాడే హక్కు బీఆర్ఎస్‌కు లేదు
- బీఆర్ఎస్ పై నిప్పులు చెరిగేస : పీవీఎన్ మాధవ్

విశాఖపట్నం, ఏప్రిల్ 11 (యదార్థవాది) : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల కోసం స్టీల్ ప్లాంట్ పరి రక్షణ కోసం మాట్లాడే హక్కు బీఆర్ఎస్ పార్టీకి లేదని బీజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, పీవీఎన్ మాధవ్

మిగతా 2లో..

# యశోద ఆస్పత్రికి ప్రభుత్వ భూములు

- 800కోట్ల విలువైన భూమిని అప్పగింత
- నిరుపించడానికి సిద్ధంగా ఉన్నా
- సవాల్ విసిలిన పిసిసి చీఫ్ రేవంత్ రెడ్డి

హైదరాబాద్,ఏప్రిల్ 11(యదార్థవాది)నిబంధనకు విరుద్ధంగా యశోద ఆస్పత్రికి ప్రభుత్వం భూములు కట్టబెట్టిందని పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి ఆరోపించారు. తెలంగాణ ఏర్పడ్డాక భూములపై కేసీఆర్ కుటుంబం కన్ను పడిందన్నారు. కావాల్సిన వాళ్లకు భూములు కట్టబెడుతూ అక్రమ సంపాదనకు తెరలేపుతున్నారని విమర్శించారు. 800 కోట్ల భూమిని కేవలం వందకోట్లకు అప్పనంగా కట్టబెట్టారని అన్నాడు.యశోద ఆస్పత్రి, కేసీఆర్ కు సంబంధించిన బంధువులు అల్లైన్డ్‌ఎడియా ఫార్మా మీరపై ఓడ్డిడి తెచ్చి, కల్వకుంట్ల జగన్నాథరావు ఈ భూములను గుండాకున్నారని

మిగతా 2లో..

2లో..

## కేంద్రం చేతుల్లో పావులుగా గవర్నర్లు

- గవర్నర్ల ద్వారా అధికార దుర్వినియోగం
- ట్విట్టర్ వేదికగా కెటిఆర్

2లో..

## దేశం కోసం జైలుకు సిద్ధం

- ప్రజల ఆశీస్సులతోనే జాతీయ స్థాయి
- ఆమ్ ఆద్మీ చీఫ్ అరవింద్

యశోద ఆసుపత్రికి

# ప్రభుత్వ భూములు

మొదటిపేజీ తరువాయి..

ఆరోపించారు. జగన్నాథ రావుకు కల్వకుంట్ల అనే ఇంటి పేరు తప్ప ఎటువంటి అర్హత లేదని తెలిపారు. భూములను వేలంలో కేటాయింపుల ద్వారా భూములను కేటాయించారని అన్నారు. 80 వేలకు గజం అమ్మాలని అప్పటి అధికారులు ఆదేశాలిచ్చారని చెప్పారు. తాను ప్రభుత్వంపై చేసిన ఆరోపణలు తప్పని నిరూపించాలని కేటీఆర్ కు సవాల్ విసిరారు. ఒక వేళ తన ఆరోపణలను తప్పని నిరూపిస్తే ఏ శిక్షకైనా సిద్ధమన్నారు. భూములు కొల్లగొట్టడం ద్వారా కేసీఆర్ లక్ష కోట్లు అక్రమ సంపాదించిందని,వాటితో దేశ రాజకీయాలను శాసించాలని చూస్తుందని రేవంత్ ఆరోపించారు. ప్రభుత్వానికి వేల కోట్ల రూపాయల ఆస్తి నష్టం జరిగిందన్నారు. రాజకీయ జూదానికి కేసీఆర్ తెరలేపిండన్నారు. ఖానా మెట్ లోని విలువైన 15 ఎకరాల భూమిని హెటిరో ఫార్మా అధినేత పార్థసారథి రెడ్డికి కేటాయించారని మీడియాకు వెల్లడిరచారు. పార్థసారధికి భూములు కేటాయించారో లేదో కేటీఆర్ చెప్పాలన్నారు. ఈ భూములపై తక్షణం స్పందించాలన్నారు.

## ఐదు లక్షల కోట్ల అప్పు ఉన్నోళ్లు....

# విశాఖ ఉక్కును కాపాడుతారా?

మొదటిపేజీ తరువాయి..

అన్నారు. మంగళవారం ఉదయం బీచ్ రోడ్ లోని బిజెపి నగర కార్యాలయం లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశం ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ తెలంగాణ లో అరాచక పాలనా చేస్తూ ఇప్పుడు ఆంధ్ర ప్రదేశ్ ను ప్రగతి పథం లో నడిపిస్తాను అంటే నమ్మే పరిస్థితిలో ఇక్కడి ప్రజలు లేరు. 5 లక్షల కోట్లు అప్పుల ఊబిలో ఉండి స్టీల్ ప్లాంట్ ను రక్షిస్తానని అనడం హాస్యాపదం అన్నరు. బిఆర్ఎస్ పార్టీ ఆంధ్ర రాష్ట్రం లో ప్రవేశించడానికే రాష్ట్ర ప్రజలకు మాయ మాటలు చెబుతుందని. తెలంగాణ విభజన సమయం కేసిఆర్ ఆంధ్ర రాష్ట్ర ప్రజలపై చేసిన వ్యాఖ్యలు రాష్ట్ర ఇప్పటికి మర్చిపోలేదని ఆయన , కేసీఆర్ ఆంధ్ర రాష్ట్రంలో అడుగుపెట్టాలి అంటే ముక్కు నెల రాసి క్షమాపణ చెప్పాలని అన్నారు. ఆంధ్ర రాష్ట్ర ప్రజలపై అక్కసుతో ఆంధ్ర ప్రజలను హైదరాబాద్ నుండి వేళ్ళగోట్టేందుకు ఆంధ్ర నుండి వచ్చిన వారందరిని బిసి ల జాబితా నుండి ఓసిలు గా మారుస్తూ జిఒ నెంబర్ 3 ను తెచ్చారని, అదేవిధంగా జిఒ నెంబర్ 124 ద్వారా ఆంధ్రలోని నిరుద్యోగులు తెలంగాణాలో పోటి పరిక్షలకు హాజరు కాకుండా చేసారని ఈ రెండు జిఒ లు రద్దు చేసిన తర్వాతే రాష్ట్ర ప్రజల కోసం మాట్లాడాలని ఆయన అన్నరు. విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ అడ్డుకుంటామని మాయమాటలు చెబుతూ ప్రధాని నరేంద్ర మోడీపై విమర్శలకు పాల్పడుతున్నారని ఇప్పటికే మోడీని ఎదుర్కోవడానికి ఎంతో మంది పార్టీలు పెట్టారని ఈ రోజున అవి ఏ పరిస్థితుల్లో ఉన్నాయో ప్రజలందరూ గమనిస్తూనే ఉన్నారని ఆయన అన్నారు. రాబోయే కాలంలో కేసీఆర్ పరిసితి కూడా అదే అని ఆయన జోష్యం చెప్పారు. నరేంద్ర మోడీ ఎక్స్ప్రెషన్ ఆఫ్ ఇంట్రెస్ట్ తో సింగరేణి బొగ్గు గనులను కాపాడటం చూసామని అదేవిధంగా విశాఖ స్టీల్ ప్లాంట్ ను కూడా ఎక్స్ప్రెషన్ ఆఫ్ ఇంట్రెస్ట్ తో కాపాడటానికి మా బిజెపి బిజెపి ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తుందని స్టీల్ ప్లాంట్ ప్రస్తుతం నష్టాల్లో ఉన్నందున వారికి బ్యాంకు రుణాలు గాని ఇతర పెట్టుబడులు కానీ వచ్చే అవకాశం లేదని ఎక్స్ప్రెషన్ ఆఫ్ ఎక్స్ప్రెస్ ద్వారా ఎవరైనా ముడి సరుకు సరఫరా చేసి తద్వారా ఉత్పత్తి అయిన వస్తువులను వారు మార్కెట్ చేసుకునే విధంగా ప్రణాళికలు రూపొందిస్తున్నామని ఇది అమ్మకం లేదా ప్రైవేటీకరణ కాదని స్టీల్ ప్లాంట్ ను కాపాడేందుకు తమ ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నమని ఆయన తెలిపారు. దీంతోపాటు ఎవరైనా మూలదానాన్ని పెట్టుబడిగా పెట్టలనుకుంటే వారికి కూడా అవకాశం కల్పిస్తామని ఆయన ఈ సందర్భంగా వివరించారు. కెసిఆర్ కు అంత ఆసక్తి ఉంటే విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ లో ఎక్స్ప్రెషన్ ఆఫ్ ఇంట్రెస్ట్ విధాన ప్రకారం ఐదు వేల కోట్లు పెట్టుబడి పెట్టి స్టీల్ ప్లాంట్ కాపాడవచ్చు అని ఆయన అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఐదు లక్షల కోట్ల అప్పులలో ఊబిలో ఆంధ్ర కోసం పెట్టుబడులు పెడతాను అనటం హాస్యాస్పదమని ఇది కేవలం ఆంధ్ర రాష్ట్ర ప్రజలను మభ్యపెట్టడానికి చేస్తున్న కుతంత్రంలో భాగం అన్నారు. ఆంధ్ర రాష్ట్రంలో టిఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశించి సభలు పెడుతూ సమావేశాలు నిర్వహిస్తుందంటే ఇది ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యమని దుమ్మెత్తి పోశారు. ఈ సమావేశంలో బిజెపి జిల్లా అధ్యక్షులు ఎం.రవీంద్ర బిజెపి అనకాపల్లి పార్లమెంట్ ఇంచార్జ్ ఎస్వీఎస్ ప్రకాష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేటర్ భర్తపై... ఎమ్మెల్యే దాడి?

గోల్నాక, ఏప్రిల్ 11(యదార్థవాది) అంబర్ పేట నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీలో నేతల మధ్య విభేదాలు రచ్చకెక్కాయి. ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్,గోల్నాక డివిజన్ కార్పొరేటర్ దూసరి లావణ్య భర్త దూసరి శ్రీనివాస్ గౌడ్ ల మధ్య విభేదాలు తారస్థాయి చేరుకున్నాయి. అంబర్ పేట అలీకేఫ్ చౌరస్తాలో మంగళవారం జరిగిన మహాత్మా జ్యోతిరావు పూలే 197వ వేడుకల సందర్భంగా ఎమ్మెల్యే, కార్పొరేటర్ భర్త మధ్య వాగ్వివాదం చోటుచేసుకుంది. ఉదయం పూలే విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించేందుకు కార్పొరేటర్ దూసరి లావణ్య, ఆమె భర్త శ్రీనివాస్ గౌడ్ లు అలీ కేఫ్ కు వచ్చారు. వారు పూలమాలవేసి నివాళులర్పిస్తున్న సమయంలోనే ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ అక్కడికి చేరుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ కార్పొరేటర్ భర్త శ్రీనివాస్ గౌడ్ మధ్య వాగ్వివాదం చోటు చేసుకోవడంతో ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. ఇరువురి మధ్య మాట పెరిగి నీ అంతు చూస్తానంటే నీ అంతు చూస్తానంటూ ఒకరినొకరు బెదిరింపులకు పాల్పడ్డారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ దూసరి లావణ్య గౌడ్ మాట్లాడుతూ రాజకీయ కక్షలతోనే ఎమ్మెల్యే తమపై దాడులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. అధికార పార్టీ ఎమ్మెల్యేగా ఉంటూ అధికార పార్టీ కార్పొరేటర్లపైనే దాడులు చేయడం ఎంతవరకు సమంజసం అని ఆమె ప్రశ్నించారు. డివిజన్ అభివృద్ధికి సహకరించాల్సిన ఎమ్మెల్యే దాడులు చేయడం సిగ్గుచేటని అన్నారు.దూసరి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ఆత్మీయ సమ్మేళనంలో జరిగిన ఘటనను మనసులో పెట్టుకొని ఎమ్మెల్యే తనపై దాడి చేశారని ఆరోపించారు. రాజకీయాలకు వచ్చినప్పుడు తాను తెగించి వచ్చానని, ఎమ్మెల్యే తనను చంపేసిన పర్వాలేదన్నారు. ఎమ్మెల్యేగా ఆయన అంబర్ పేట నియోజకవర్గవర్గాన్ని ఏం అభివృద్ధికి చేశారో చూపించాలని కోరారు. తనపై దాడి చేసిన ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ పై మంత్రులు కేటీఆర్, హరీష్ రావులకు ఫిర్యాదు చేస్తానని దూసరి తెలిపారు.

# నిరూపిస్తే రాజీనామా!

మొదటిపేజీ తరువాయి

లేదని ఎద్దేవా చేశారు. నిందితులుగా ఉన్న వాళ్ల దర్యాప్తును తప్పు పట్టడం కామన్ అని చెప్పారు. వరంగల్ లో అనేక కేసుల్లో బీఆర్ఎస్, బీజేపీ, కాంగ్రెస్ నాయకులు కూడా అరెస్టు అయ్యారని తెలిపారు. బండి సంజయ్ ని ఆశ్రయించిన బాధితులు.తన వల్ల కేసుల పాలైన రౌడీలు, భూ కబ్జాదారులు, పీ.డీ యాక్ట్ బాధితులు, ఇతర నేరాలకు పాల్పడిన వారు ఉండవచ్చన్నారు. తాను నల్గొండ, ఖమ్మంతో పాటు,ఏపీలో అనేక ప్రాంతాల్లో డ్యూటీ చేశానని సీపీ రంగనాథ్ తెలిపారు. తాను ఎక్కడ చేసినా ప్రజలు గుర్తు పెట్టుకుంటారన్నారు. తన కెరీర్‌లో ఒక్క దందా చేసినా,సెటిల్ మెంట్ చేసినట్లు నిరూపించినా ఉద్యోగాన్ని వదిలిపెట్టి వెళ్లిపోతానని సవాల్ విసిరారు. పదో తరగతి పేపర్ మాల్ ప్రాక్టీస్ కేసులో చాలామంది మెసేజ్ పంపారని,వారందరిని విచారణకు పిలుస్తున్నామన్నారు. మీడియా వాళ్ళను కూడా విచారణకు పిలుస్తున్నామని చెప్పారు. తాను రాజకీయాలకు అతీతంగా ఉద్యోగం చేశానని సీపీ రంగనాథ్ తెలిపారు. ఏప్రిల్ 12వ తేదీన వరంగల్ పోలీస్ కమిషనరేట్ లో ప్రజావాణి ఉంటుందని,చాలా మంది న్యాయం కోసం వస్తారని చెప్పారు. తన దగ్గరికి దళారులు రారని, సామాన్యులు న్యాయం కోసం నలిగిపోయిన వారే వస్తారన్నారు. సత్యం బాబు కేసుపై బండి సంజయ్ కు పూర్తి అవగాహన లేనట్లుందని చురకలంటించారు. ఆ కేసును దర్యాప్తు చేసింది తాను కాదన్నారు. తాను ప్రమాణం చేసే ఉద్యోగంలోకి వచ్చానని, ప్రతీసారి ప్రమాణం చేయాల్సిన అవసరం లేదన్నారు. చేయమంటే ప్రమాణం చేసేందుకు సిద్ధమన్నారు.

కొల్లాది మంది ప్రజల ఆశలు ఇప్పుడు ఆమ్ ఆద్మీ పార్టీ పట్ల విశ్వాసంగా మారాయన్నారు. ప్రజలు తమకు పెద్ద బాధ్యతను ఇచ్చారని తెలిపారు. దేవుని ఆశీర్వాదంతో ఈ బాధ్యతను నిజాయితీగా నిర్వహిస్తామని చెప్పారు.ఆమ్ ఆద్మీ పార్టీకి జాతీయ పార్టీ గుర్తింపును ఎన్నికల కమిషన్ సోమవారం ప్రకటించింది. ఈ సందర్భంగా ఆ పార్టీ కార్యాలయంలో కార్యకర్తలతో కార్యకర్తలకు పిలుపునిచ్చారు. దేశ ప్రగతిని అడ్డుకోవాలని కోరుకునే దేశ వ్యతిరేక శక్తులంతా ఆమ్ ఆద్మీ పార్టీకి వ్యతిరేకమని చెప్పారు. ఈ సందర్భంగా ప్రస్తుతం జైలులో ఉన్న ఆ పార్టీ నేతలు సత్యేందర్ జైన్, మనీశ్ సిసోడియాలను గుర్తు చేశారు. జైలుకు వెళ్లడానికి భయపడేవారు పార్టీని వదిలిపెట్టాలన్నారు. భారత దేశాన్ని ప్రపంచంలో ప్రథమ స్థానంలో నిలిపేందుకు నిర్ణయం తీసుకుంది. ఎన్సీపీ, సీపీఐ, టీఎంసీ పార్టీలు జాతీయ హోదాను కోల్పోయాయని ప్రకటించింది. అదే సమయంలో ఆమ్ ఆద్మీ పార్టీకి జాతీయ హోదాను ప్రకటించింది. మరోవైపు టీఆర్ఎస్‌ను బీఆర్ఎస్‌గా ప్రకటించిన కేసీఆర్‌కు ఈసీ షాకిచ్చింది. ఏపీలో బీఆర్ఎస్ రాష్ట్ర పార్టీ గుర్తింపును తొలగించింది. బీఆర్ఎస్ తెలంగాణలో మాత్రమే రాష్ట్ర పార్టీగా కొనసాగుతుందని ఈసీ టీఎంసీ వ్యవస్థాపక అధ్యక్షురాలిగా కొనసాగుతున్నారు. ఈశాన్య రాష్ట్రాల్లో సభ్యులున్నా జాతీయ పార్టీ గుర్తింపును కాపాడుకునే స్థాయిలో లేరు. ఆమ్ ఆద్మీ పార్టీ ఢిల్లీతో పాటు పంజాబ్‌లో అధికారంలో ఉంది. గుజరాత్‌లో తక్కువ సీట్లు వచ్చినా ఓట్ షేర్ గణనీయంగా ఉండటంతో జాతీయ హోదా దక్కింది. ఇతర రాష్ట్రాల్లోనూ ఆప్‌కు ఉనికి ఉంది.

# కేంద్రం చేతుల్లో పావులుగా గవర్నర్లు

హైదరాబాద్ ఏప్రిల్11(యదార్థవాది) బీజేపీయేతర రాష్ట్రాలకే కేంద్రం సహకరించడం లేదని మంత్రి కేటీఆర్ అన్నారు. ఆ రాష్ట్రాలపై ప్రతీకారేచ్ఛతో కేంద్రం వ్యవహరిస్తున్నట్లు ఆయన ఆరోపించారు. రాజ్యాంగ పరమైన ఉన్నత పదవుల్లో ఉన్నవారు,కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో రాజకీయ పావులుగా మారినట్లు ఆయన విమర్శించారు. నాన్ బీజేపీ రాష్ట్రాల పట్ల కేంద్రం అనుసరిస్తున్న వైఖరిని మంత్రి కేటీఆర్ తప్పుపట్టారు. ఆయన తన ట్విట్టర్‌లో ఈ విషయాన్ని వెల్లడిరచారు. గవర్నర్ల వ్యవస్థను రద్దు చేయాలని అభిప్రాయ పడుతూ తెలంగాణ ప్రభుత్వ డిజిటల్ మీడియా డైరెక్టర్ కొణతం దిలీప్ చేసిన ట్వీట్‌ను మంత్రి కేటీఆర్ రీట్వీట్ చేశారు. ఆ ట్వీట్‌కు కేటీఆర్ తన కామెంట్ జోడించారు. దేశంలోని నాన్ బీజేపీ రాష్ట్రాల్లో ఉన్న గవర్నర్ల తమ అధికారాలను నిర్దాక్షిణ్యంగా దుర్వినియోగం చేస్తున్నారని, గవర్నర్‌కు వ్యతిరేకంగా తమిళనాడు ప్రభుత్వం చేసిన తీర్మానాన్ని సమర్థిస్తూ కొణతం దిలీప్ ట్వీట్ చేశారు. బ్రిటీష్ కాలం నాటి గవర్నర్ వ్యవస్థను రద్దు చేయాలని ఆయన అభిప్రాయ పడ్డారు. తెలంగాణ గవర్నర్ కూడా కొన్ని బిల్లులను పెండిరగ్‌లో పెట్టిన విషయాన్ని ఆయన తన ట్వీట్‌లో పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో మంత్రి కేటీఆర్ తన ట్విట్టర్‌లో స్పందిస్తూ దేశంలో ప్రజాపాలన చాలా బాధాకరంగా సాగుతోందన్నారు. రాజ్యాంగపరమైన ఉన్నత పదవుల్లో ఉన్నవారు. కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో రాజకీయ పావులుగా మారినట్లు ఆయన ఆరోపించారు. నాన్ బీజేపీ రాష్ట్రాలను ఓసారి గమనించండి అని, కేంద్రం ఆ రాష్ట్రాలకు సహకరించడం లేదని, ప్రతీకారేచ్ఛతో వ్యవహరిస్తోందని మంత్రి విమర్శించారు. సహకార సమాఖ్య పాలనకు ఇదేమైనా మోడల్‌గా ఉంటుందా అని ఆయన ప్రశ్నించారు. టీమ్ ఇండియా స్ఫూర్తిని దెబ్బతీసేలా కేంద్ర వైఖరి ఉందని, ఇది దేశ ప్రగతికి, సామరస్యానికి ఏ విధంగా దోహదపడుతుందని మంత్రి కేటీఆర్ తన ట్వీట్‌లో అడిగారు.

# లైంగిక వేధింపుల తోనే వివేకా హత్య!

హైదరాబాద్,ఏప్రిల్11(యదార్థవాది) మాజీ ఎంపీ వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసులో కొత్తకోణం వెలుగు చూసింది. వైఎస్ భాస్కర్ రెడ్డి దాఖలు చేసిన పిటిషన్ పై తెలంగాణ హైకోర్టు విచారణ చేపట్టింది. ఈ క్రమంలో దస్తగిరిని అప్రూవర్ గా అనుమతించవద్దని భాస్కర్ రెడ్డి కోర్టును కోరారు. వాదనల సందర్భంగా వివేకా హత్య కేసులో కొత్త కోణం వెల్లడైంది. సునీల్ యాదవ్ తల్లిని వివేకా లైంగికంగా వేధించారని, తల్లిని లైంగికంగా వేధించడం వల్లే వివేకాను సునీల్ యాదవ్ హత్య చేశారని భాస్కర్ రెడ్డి తరఫు న్యాయవాది కోర్టులో వాదనలు వినిపించారు. వాదనలు విన్న పిమ్మట తదుపరి విచారణను తెలంగాణ హైకోర్టు గురువారానికి వాయిదా వేసింది. మాజీ మంత్రి వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసుపై తెలంగాణ హైకోర్టులో విచారణ జరిగింది. ఈ కేసులో కొత్త కోణం వెలుగు చూసింది. సునీల్ యాదవ్ తల్లిని వివేకా లైంగిక వేధింపులకు గురిచేశాడని భాస్కర్ రెడ్డి తరుపు న్యాయవాది పేర్కొన్నారు. దస్తగిరి అప్రూవర్‌ను సవాల్ చేస్తూ భాస్కర్ రెడ్డి వేసిన పిటిషన్‌పై వాదనలు వినిపించారు. సునీల్ యాదవ్ తల్లిని వివేకా లైంగిక వేధింపులకు గురిచేశాడని వాదనల్లో ఈ విషయం వెల్లడైంది. దీంతో కక్ష కట్టి సునీల్ యాదవ్ వివేకా తలపై దాడి చేసి హత్య చేశాడని పిటిషనర్ తరుపు న్యాయవాది పేర్కొన్నారు. అలాగే ఈ కేసులో ఎస్పీ రాంసింగ్ వ్యవహారంపై సుప్రీంకోర్టుకు వెళ్లారని, రాంసింగ్ వ్యక్తి గతంగా టార్గెట్ చేసి తమను ఇరికిస్తున్నారని నిందితుడు భార్య తులసమ్మ వాదనలు వినిపించింది. దీంతో రామ్ సింగ్ వ్యవహారం పై అనుమానాలు రావడం తో కొత్త ఐవోను నియమించిందన్నారు. కొత్తగా నియమించిన సిట్ వివరాల ఆర్డర్ కాపీ ఉందా అని వాదనలు విన్న న్యాయస్థానం ప్రశ్నించింది. నూతనంగా నియమించిన సీబీఐ సిట్ టీమ్ అధికారుల వివరాలను పిటిషనర్ తరఫు న్యాయవాది ఇచ్చారు. గూగుల్ టెక్ ఔట్‌ను ఆధారంగా చేసుకొని ఎలా తమను కేసులో పెడతారని ప్రశ్నించారు. సీబీఐ, సునీత కలిసిపోయి దస్తగిరిని అప్రూవర్‌గా మార్చారని వాదనల్లో ఆరోపించారు. తదుపరి విచారణ గురువారంకి కోర్టు వాయిదా వేసింది. వివేకానందరెడ్డి హత్య కేసులో తన విచారణకు సంబంధించిన ఆడియో, వీడియో రికార్డులను సమర్పించేలా సీబీఐని ఆదేశించాలని కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి సోమవారం హైకోర్టును కోరారు. తన విచారణను ఆడియో, వీడియో రికార్డు చేయాలని గతంలో దాఖలు చేసిన పిటిషన్‌లోనే మధ్యంతర పిటిషన్ వేశారు. గత నెల 14న హైదరాబాద్‌లో సీబీఐ అధికారులు అవినాష్‌రెడ్డి విచారించిన విషయం తెలిసిందే. ఆ రోజు విచారణకు సంబంధించిన ఆడియో, వీడియో రికార్డులు సమర్పించేలా సీబీఐని ఆదేశించాలని పిటిషన్‌లో విజ్ఞప్తి చేశారు.

# 67వ రోజుకు చేరుకున్న లోకేశ్ పాదయాత్ర

- **తాడిపత్రిలోకి ప్రవేశించిన యువగళం**
- **ఘనంగా స్వాగతం పలికిన జెసి బ్రదర్స్**
- **వెంట నడిచిని మాజీమంత్రి సోమిరెడ్డి**

అనంతపురం,ఏప్రిల్11(యదార్థవాది): టీడీపీ యువనేత నారా లోకేష్ యువగళం పాదయాత్ర విజయవంతంగా కొనసాగుతోంది. మంగళవారం ఉదయం ఉలికుంటపల్లి విడిది కేంద్రం నుండి 67వ రోజు పాదయాత్రను యువనేత ప్రారంభించారు. నేటితో శింగనమల నియోజకవర్గంలో పాదయాత్ర పూర్తి అయ్యింది. తాడిపత్రి నియోజకవర్గంలోకి ప్రవేశించిన యువగళం పాదయాత్ర ప్రవేశించింది. ఈ క్రమంలో లోకేష్‌కు టీడీపీ నేతలు ఘన స్వాగతం పలికారు. జేసీ ప్రభాకర్ రెడ్డి, జేసీ దివాకర్ రెడ్డి , జేసీ అస్మిత్ రెడ్డి , పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తాడిపత్రికి చేరుకుని లోకేష్‌కు పూలమాలతో స్వాగతం పలికారు.అంతకుముందు ఉలికుంటపల్లి విడిది కేంద్రం వద్ద మహనీయుడు జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి లోకేష్, టీడీపీ ముఖ్య నేతలు పూలమాల వేసి నివాళులర్పించారు. అణగారినవర్గాల ఆశాజ్యోతి, సామాజిక తత్వవేత్త, సంఘసంస్కర్త జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా ఆ మహనీయుని స్మృతిలో నివాళులు అర్పిస్తున్నట్లు లోకేష్ తెలిపారు. మహిళలు, అట్టడుగువర్గాల ఆత్మగౌరవ పోరాటానికి విద్యనే ఆయుధంగా అందించిన పూలే మహాశయుని ఆశయసాధనకి కృషి చేయడం మనందరి బాధ్యత. జై పూలే అంటూ లోకేష్ నివాళి అర్పించారు. మరోవైపు యువగళంకు సంఘీభావంగా మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పాదయాత్రలో పాల్గొన్నారు. యువగళం పాదయాత్ర 66వ రోజు శింగనమల నియోజకవర్గం సోదనంపల్లి క్రాస్ విడిది కేంద్రం నుంచి ప్రారంభమైంది. సోదనంపల్లి శివార్లలో గొర్రెల పెంపకందారులను లోకేష్ కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పెద్దమట్లగొంది, సలకంచెరువు గ్రామం ప్రారంభంలో కార్యకర్తలు, నాయకులు యువనేతకు ఘనస్వాగతం పలికారు. అలాగే లోకేష్‌ను కలిసిన ఎస్సీ కాలనీవాసులు తమ సమస్యలను ఏకరవు పెట్టగా.. టీడీపీ అధికారంలోకి రాగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఆపై సలకంచెరువు వద్ద బీసీల ప్రతినిధులతో ముఖాముఖిలో వారి సాధకబాధకాలు విన్నారు. కొరివిపల్లి, ఉల్లికల్లు గ్రామస్తులు పాదయాత్రకు సంఘీభావంగా లోకేష్ వెంట నడిచారు.

## విశాఖ ఉక్కు...

# తెలుగు ప్రజల సెంటిమెంట్

మొదటిపేజీ తరువాయి..

ఏపీ ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి స్పష్టం చేశారు. ప్రధాని మోదీతో కూడా చాలాసార్లు మాట్లాడారని, జగన్ ప్రతిపాదనలనే ఇవాళ కేటీఆర్ కూడా చెప్పారని సజ్జల అన్నారు. విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ బిడ్డింగ్‌లో తెలంగాణ పాల్గొనబోతుందా అని ఆయన ప్రశ్నించారు. తాము స్టీల్ ప్లాంట్ వయబులిటీ గురించే ఆలోచిస్తున్నామని, స్టీల్ ప్లాంట్ టెండర్‌లో చాలా పరిమితులు ఉన్నాయని, విశాఖ స్టీల్ ప్లాంట్ తెలుగు ప్రజల సెంటిమెంట్ అని సజ్జల అన్నారు. సంక్షేమ పథకాలను విపక్షాలు ఓర్చుకోలేకపోతున్నాయని, స్టీల్ ప్లాంట్‌పై విపక్షాలు అసత్యప్రచారం చేస్తున్నాయని సజ్జల ఆగ్రహం వ్యక్తం చేశారు. విశాఖ ఉక్కు ప్రైవేటుపరం కాకుండా అడ్డుకోవాలని తెలంగాణలోని కేసీఆర్ ప్రభుత్వం నిర్ణయించింది. విశాఖ ఉక్కు పరిశ్రమ నిర్వహణకు మూలధన సేకరణలో భాగంగా ఆసక్తి వ్యక్తీకరణను ఆహ్వానించిన నేపథ్యంలో, దాని బిడ్డింగ్‌లో పాల్గొనాలని నిశ్చయించింది. బిడ్డింగ్‌ను దక్కించుకోగలిగితే ఇటు పాలనాపరంగా, అటు రాజకీయంగా కేంద్రంలోని బీజేపీకి కర్రుకాల్చి వాత పెట్టినట్లవుతుందని, ప్రైవేటీకరణను అడ్డుకున్నామని రెండు తెలుగు రాష్ట్రాల్లోనే గాక దేశమంతా మైలేజీ వస్తుందని బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్ భావిస్తున్నట్లు తెలుస్తోంది. గత నెల 27న ఈవోఐ విడుదల అయింది. ఈ నెల 15వ తేదీ మధ్యాహ్నం వరకు ఆసక్తిగల కంపెనీలు బిడ్లు దాఖలు చేయవచ్చు. ఈవోఐ బిడ్లలో ప్రభుత్వాలు నేరుగా పాల్గొనేందుకు వీల్లేదు. కంపెనీలు మాత్రమే పాల్గొనాలి. ఈ నేపథ్యంలో తెలంగాణ సర్కారుకు సింహభాగం వాటా ఉన్న సింగరేణి సంస్థను రంగంలోకి దించాలని కేసీఆర్ నిర్ణయించినట్లు తెలిసింది. ఆ మేరకు అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు సమాచారం. దీంతో ఒకట్రెండు రోజుల్లో అధికారుల బృందం ఒకటి వైజాగ్ స్టీల్ ప్లాంట్‌కు వెళ్లి, అధ్యయనం చేయనుంది.

## తమిళనాడు ప్రభుత్వానికి

# సుప్రీంలో చుక్కెదురు

**ఆర్ఎస్ఎస్ ర్యాలీలు నిర్వహించుకోవచ్చు**

న్యూఢిల్లీ,ఏప్రిల్11(యదార్థవాది): తమిళనాడులో ఆర్ఎస్ఎస్ ర్యాలీలు నిర్వహించుకునేందుకు మార్గం సుగమమైంది. రాష్ట్రంలో ఆర్ఎఎస్ఎస్ ర్యాలీలు నిర్వహించుకోవచ్చన్న మద్రాసు హైకోర్టు తీర్పును సవాలు చేస్తూ ఎంకే స్టాలిన్ ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌ను జస్టిస్ వి.రామసుబ్రమణియన్, పంజక్ మిథాల్‌తో కూడిన సుప్రీంకోర్టు ధర్మాసనం కొట్టివేసింది.స్వాతంత్య్ర వచ్చి 75 ఏళ్లు కావడం, గాంధీ జయంతిని పురస్కరించుకుని ర్యాలీలు నిర్వహించేందుకు అనుమతించాలని గత ఏడాది అక్టోబర్‌లో తమిళనాడు ప్రభుత్వాన్ని ఆర్ఎస్ఎస్ కోరింది. అయితే, నిషేధిత 'పాపులర్ ఫ్రంట్ ఆఫ్ ఇండియా' నుంచి దాడుల ముప్పు ఉందంటూ ఈ ర్యాలీలకు తమిళనాడు ప్రభుత్వం అనుమతి నిరాకరించింది. దీంతో మద్రాసు హైకోర్టును ఆర్ఎస్ఎస్ ఆశ్రయించింది. దీనిపై విచారణ జరిపిన హైకోర్టు గత ఏడాది నవంబర్‌లో కొన్ని షరతులపై ఆర్ఎస్ఎస్ ర్యాలీలకు అనుమతి ఇచ్చింది. అయితే దీనిపై కూడా ఆర్ఎస్ఎస్ డివిజన్ బెంచ్‌కు వెళ్లడంతో ఎలాంటి షరతులు లేకుండా ర్యాలీలు నిర్వహించుకునేందుకు అనుమతిస్తూ డివిజన్ బెంచ్ ఈ ఏడాది ఫిబవరి 10న తీర్పు చెప్పింది. దీనిపై స్టాలిన్ ప్రభుత్వం సుప్రీంకోర్టుకు వెళ్లింది. ర్యాలీల ను పూర్తిగా తాము వ్యతిరేకించడం లేదని, నిఘావర్గాల హెచ్చరికలతోనే వీధివీధిన ర్యాలీలకు అనుమతిం చడం లేదని చెప్పింది. దీనిపై విచారణ జరిపిన అత్యున్నత న్యాయస్థానం.. మద్రాసు హైకోర్టు తీర్పును సమర్థిస్తూ స్టాలిన్ సర్కార్ పిటిషన్‌ను మంగళవారంనాడు కొట్టివేసింది. దీంతో తమిళనాడులో ఆర్ఎస్ఎస్ ర్యాలీలు నిర్వహించేందుకు మార్గం సుగమమైంది.

# ఆదానీ కోసమే... విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ

మొదటిపేజీ తరువాయి..

ప్రభుత్వ రంగ సంస్థలను విక్రయిస్తే ఉద్యోగులు నష్టపోతారని అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలకు బీఆర్ఎస్ ప్రభుత్వం పెద్దపీట వేసిందని, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రోత్సహించాలనే లక్ష్యంతో బీహెచ్ఇఎల్‌కు నేరుగా అధిక ఆర్డర్లు ఇచ్చిన రాష్ట్రం తెలంగాణ అని మంత్రి పేర్కొన్నారు. బీమా పథకాలన్నీ ఎల్ఐసీకి అప్పగించారని, నష్టాలను ప్రజలకు లాభాలను నచ్చినవారికి అప్పగించడం.. కేంద్రం ఆలోచనగా కనిపిస్తోందని మంత్రి కేటీఆర్ తీవ్ర స్థాయిలో విమర్శించారు. బైలదిల్లా గనులను ఆదానీకి అప్పగించే క్రమంలో విశాఖను కూడా కట్టబెట్టే ప్రయత్నాల్లో భాగంగానే విశాఖ ఉక్కు ఫ్యాక్టీర ప్రైవేటీకరణ యత్నాలు సాగుతున్నాయని అన్నారు. సెయిల్ ద్వారా బయ్యారంలో స్టీల్ ఫ్యాక్టరీ పరిశీలిస్తామని విభజన చట్టంలో కేంద్రం స్పష్టంగా చెప్పిందని మంత్రి కేటీఆర్ అన్నారు. బయ్యారం, కడపలో స్టీల్ ఫ్యాక్టరీలు ఏర్పాటు చేస్తామని, కేంద్రం హామీ ఇచ్చిన విషయాన్ని మంత్రి ఈ సందర్భంగా గుర్తు చేశారు. బయ్యారం స్టీల్ ఫ్యాక్టరీ కోసం ప్రధాన మంత్రి నరేంద్రమోదీని ఎన్నోసార్లు కలిశానని, బైలాదిల్లా నుంచి బయ్యారానికి, 50 శాతం పైప్‌లైన్ ఖర్చు భరిస్తామని చెప్పామని అన్నారు. 2014 నుంచి బయ్యారం గురించి ప్రశ్నిస్తున్నామని, కేంద్ర మంత్రులను కలిసినా ఎలాంటి లాభం లేదని మంత్రి కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. అయితే బయ్యారం వెనుక ఉన్న కుట్రను గుర్తించలేక పోయామని, 2018 సెప్టెంబర్‌లో అదానీ గ్రూప్ బైలదిల్లా ఐరన్ ఓర్ కంపెనీ పెట్టిందని మంత్రి కేటీఆర్ అన్నారు. బైలదిల్లా నుంచి ఐరన్ ఓర్‌ను.. గుజరాత్‌లోని ముంద్రాకు తరలించేలా ప్రణాళిక చేశారని మంత్రి ఆరోపించారు. విశాఖ స్టీల్ ప్లాంట్‌ను కావాలనే నష్టాల్లోకి నెట్టారని, అదానీ కోసమే విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ చేస్తున్నారని విమర్శించారు. బైలదిల్లా గనులపై అదానీ, కేంద్ర పెద్దల కన్ను పడిరదని, నష్టాలను చూపించి దోస్తులకు చౌకగా విక్రయించడం ప్రధాని మోదీ విధానమని అన్నారు. తెలుగు రాష్ట్రాలపై మోదీ చేస్తున్న కుట్రను, ఎండగట్టేందుకు బీఆర్ఎస్ కృషి చేస్తోందని మంత్రి కేటీఆర్ స్పష్టం చేశారు. ఈ క్రమంలో విశాఖ ఉక్కు ప్రైవేటీకరణకు కేంద్రం కుట్రలను బహిర్గతం చేస్తున్నామని మంత్రి కేటీఆర్ అన్నారు. నష్టాలను జాతికి అంకితం చేసి లాభాలను నచ్చిన వ్యక్తులకు అప్పగించడమే కేంద్రం ఆలోచనగా కనిపిస్తోందని విమర్శించారు. ప్రభుత్వ రంగ సంస్థలకు తమ ప్రభుత్వం పెద్దపీట వేసిందని , వాటిని ప్రైవేటీకరణ చేస్తే వచ్చే సమస్యలేంటో సీఎం కేసీఆర్ చాలా సార్లు చెప్పారన్నారు. ప్రభుత్వరంగ సంస్థలను ప్రోత్సహించాలనే లక్ష్యంతో బిహెచ్ఇఎల్‌కు నేరుగా అధిక ఆర్డర్లు ఇచ్చిన రాష్ట్రం తెలంగాణ అని గుర్తుచేశారు. విశాఖ స్టీల్ కు, బయ్యారం ఉక్కుకు చాలా వత్యాసం ఉందని మంత్రి కేటీఆర్ తెలిపారు. బండి సంజయ్ ఎప్పుడు ఏం మాట్లాడుతాడో ఆయనకే తెలియదని విమర్శించారు. కడప, బయ్యారంలో స్టీల్ ప్లాంట్ పెడతామని విభజన చట్టంలో కేంద్రం హామీ ఇచ్చిందని కేటీఆర్ చెప్పారు. 2014 నుంచి తాము బయ్యారం గురించి ప్రశ్నిస్తున్నామని, కేంద్రమంత్రులను కలిసిన లాభం లేదని చెప్పారు. బయ్యారంలో ఇనుము నాణ్యత లేదని అసత్య ప్రచారం చేశారని ఆరోపించారు.

ఆదానీ ప్రయోజనాలే లక్ష్యంగా కేంద్రం పనిచేస్తుందని కేటీఆర్ విమర్శించారు. తెలుగు రాష్ట్రాల పట్ల కేంద్ర ప్రభుత్వానికి నిజంగా చిత్తశుద్ధి ఉంటే ఆదానీకి అప్పగిస్తూ కేంద్రం తీసుకున్న బైలదిల్లా పర్మిషన్ రద్దు చేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. ఇక ఏప్రిల్ 27న తెలంగాణ భవన్ లో సీఎం కేసీఆర్ అధ్యక్షతన పార్టీ జనరల్ బాడీ మీటింగ్ ఉంటుందని కేటీఆర్ తెలిపారు. బీఆర్ఎస్ ఆవిర్భావం సందర్భంగా ఈ నెల 25న నియోజకవర్గ స్థాయి సమావేశాలను విజయవంతంగా నిర్వహించాలని మంత్రి కేటీఆర్ సూచించారు. ప్రతి గ్రామంలో, మున్సిపల్ వార్డులో ప్రతి డివిజన్‌లో పార్టీ జెండా ఎగురవేసి.. సమావేశం నిర్వహించే బాధ్యత నియోజకవర్గ ఇన్‌ఛార్జిలదే అని మంత్రి కేటీఆర్ మరోసారి సూచించారు. ఈ మేరకు హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ నెల 27న పార్టీ ఆవిర్భావ దినోత్సవం నాడు భారత రాష్ట్ర సమితి కేంద్ర కార్యాలయమైన తెలంగాణ భవన్‌లో పార్టీ అధ్యక్షులు కేసీఆర్ నాయకత్వంలో సర్వసభ్య సమావేశం జరుగుతుందని మంత్రి కేటీఆర్ తెలిపారు. ఈ సమావేశాల్లో భాగంగా పార్టీ పతాక ఆవిష్కరణ చేసి. పలు అంశాలపై తీర్మానాలు, చర్చలు జరుపుతామని వెల్లడించారు. 22 సంవత్సరాల ప్రస్థానం పూర్తి చేసుకుని 23వ ఏట పార్టీ అడుగుపెడుతున్న సందర్భంగా అన్ని అంశాలపై సావధానంగా చర్చిస్తారని తెలిపారు. తెలంగాణలో జరగబోయే అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల సన్నద్ధతపై కూడా చర్చించడం జరుగుతుందని చెప్పారు. ' ఇప్పటికే ఆత్మీయ సమ్మేళనాలు రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్నాయి. కొన్ని కొన్ని నియోజకవర్గాల్లో బహిరంగ సభల స్థాయిలో జరుగుతున్నాయి. వాటిని కూడా మే నెలాఖరు వరకు పొడిగించాం. పార్టీ అన్నిరకాలుగా ఎన్నికలతో పాటు అన్ని పోరాటాలకు సన్నద్ధంగా ఉండాలని, ఎప్పటికప్పుడు కార్యకర్తలతో సంభాషణ జరగాలని ఈ ఆత్మీయ సమ్మేళనాలు ఏర్పాటుచేశాం. ఇవి చక్కగా జరుగుతున్నాయి. అక్కడక్కడ మా దృష్టికి వచ్చిన చిన్న ఇబ్బందులను కరెక్ట్ చేసుకుని ముందుకెళ్తామని తెలిపారు.

**చొప్పదండి, ఏప్రిల్ 11 (యుదార్థవాది) :** దివ్యాంగుల సంక్షేమమే టీఆర్ఎస్ రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం అని చొప్పదండి ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ అన్నారు. చొప్పదండి నియోజకవర్గ కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం ఉదిత బ్యాటరీ ట్రై సైకిళ్లను కృత్రిమ అవయాల యూనిట్ శిబిరాన్నిచొప్పదండి ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ ప్రారంభించారు. సందర్భంగా ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వికలాంగులకు చేయూతనందిస్తున్నదని తెలిపారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ప్రతి నెల 3016 రూపాయలు నేరుగా దివ్యాంగుల ఆకౌంట్లో పడుతున్నాయని తెలిపారు. చొప్పదండి నియోజకవర్గం లోని 159 మంది వికలాంగుల నుంచి సహాయ ఉపకరణాల కోసం దరఖాస్తులు స్వీకరించినట్లుగా తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి సబిత, జెడ్పి సీతఆహ్ ప్రియాంక, మున్సిపల్ వైస్ చర్పన్ గుర్రం నీరజ, ఎంపీపీ చిలుక కవిందర్, జెడ్పిటిసి మాచర్ల సొజన్య, ఎంపీడీవో స్వరూప, సిడిపిఓ కస్తూరి పాల్గొన్నారు.

**ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా మంగళవారం ఎమ్మెల్యేను పర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసిన పెద్దఅంబర్ పేట్ మున్సిపాలిటీ 4వ వార్డు కౌన్సిలర్ వడ్డేపల్లి విద్యా విజేందర్ రెడ్డి.ఈ కార్యక్రమంలో ఎఫ్.ఎస్.ఐ.ఎస్ బ్యాంక్ డైరెక్టర్ ఇదికల మహేందర్ రెడ్డి,నాయకులు అద్దం సిరంజన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.**

**-అబ్దుల్లాపూర్ మెట్, ఏప్రిల్ 11 (యుదార్థవాది)**

## మహాత్మ పూలే అంబేడ్కర్ కు గురువు

### పూలే జయంతితో నాయి బ్రాహ్మణులు

**తిరుమల, ఏప్రిల్ 11 (యుదార్థవాది)** అందరి శ్రేయస్సు కోరుతూ సంఘ సంస్కర్తగా నిలిచిన జ్యోతిరావు పూలే ను రాజ్యాంగ సృష్టికర్త డాక్టర్ అంబేద్కర్ తన గురువు అని పేర్కొన్నారని, తిరుమల కళ్యాణకట్ట నాయి బ్రాహ్మణులు కొనియాడారు. పూలే జయంతోత్సవాలలో భాగంగా తిరుమల బాలాజీ కాలనీలోని జ్యోతిరావు పూలే విగ్రహానికి తిరుమల కళ్యాణ కట్ట ఉద్యోగులు టీటీడీ బీసీ వెల్ఫేర్ సంఘం, నేషనల్ బిసి వెల్ఫేర్ ఫ్రాసిస్ అసోసియేషన్ల ఆధ్వర్యంలో ఘనంగా పూలమాలలు వేసి నివాళులర్పించారు. అదేవిధంగా టిటిడి మహతి కళాక్షేత్రంలో టీటీడీ ఆధ్వర్యంలో నిర్వహించిన పూలే జయంతోత్సవంలో పాల్గొన్న ఈ నేతలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన బీసీ వెల్ఫేర్ సంఘాల సభ్యులు అవార్డులను అందుకున్నారు. ఈ జయంతోత్సవాలలో టీటీడీ బీసీ వెల్ఫేర్ సంఘం, నేషనల్ బిసి వెల్ఫేర్ బ్యాక్ వర్డ్ ఫ్రాసిస్ బాలాజీ జిల్లా అధ్యక్షులు ఎస్ ఎస్ శ్రీనివాస్, టిటిడి ఎంప్లాయిస్ నేతలు రామచంద్రయ్య, వీరల కిరణ్, శైలేంద్ర కుమార్, పాపలూరి రవీంద్రబాబు, పవన్ మునీంద్ర బాబు వెంకటసుబ్బయ్య (చిన్ని) తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి 25000 రూపాయల డిపాజిట్

**భీంగల్, ఏప్రిల్ 11 (యుదార్థవాది)** మండలం పల్లికొండ గ్రామానికి చెందిన కర్రోల్ల సుమన్ ఇటీవల తీవ్రమైన కిడ్నీ సంబంధిత వ్యాధితో మరణించారు. సుమన్ 5 సంవత్సరాల క్రితం గల్ఫ్ వెళ్ళి పని దొరకక నష్టపోయి తిరిగి వచ్చి ఉన్న కొన్ని గొర్రెలను మేపుకొని జీవితం గడిపి కుటుంబాన్ని పోషించాడు. అప్పులు ఎక్కువ కావడంతో గొర్రెలను అమ్మేసి ఊరిలోనే వేరొకరి దగ్గర గొర్ల కాపరిగా జీతం ఉన్నాడు. విధి వక్రీకరించి కిడ్నీ వ్యాధితో అతను మరణించాడు.ఆరించే శ్రావెల్ అధినేత ముత్యాల సునీల్ కుమార్ గారు పది రోజుల క్రితం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. సుమన్ కుటుంబానికి 25000 రూపాయలు డిపాజిట్ చేస్తానని హామీ ఇచ్చారు. ఇచ్చిన హామీ మేరకు సుమన్ కూతురు (కీర్తి) పేరుమీద బ్యాంక్ లో ఈరోజు 25000 రూపాయలు డిపాజిట్ చేసి వారి కుటుంబ సభ్యులకు అందించడం జరిగింది. సంబంధిత పత్రాలను సునీల్ యువసేన సభ్యులు వారి కుటుంబ సభ్యులకు అందించడం జరిగింది.

# ఎంపీపీగా జ్యోతి నాయక్ బాధ్యతలు

**నర్సాపూర్, ఏప్రిల్ 11 (యుదార్థవాది)** నర్సాపూర్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ జ్యోతి సురేష్ నాయక్ నర్సాపూర్ మండల పరిషత్ బాధ్యతలు తీసుకోవడం జరిగింది .తోడేసుల చేసిన సమాధానం చెప్పే విధంగా హైకోర్టు స్టే ఇచ్చిందని ఆమె తెలిపారు.ఈ కార్యక్రమంలో టీపీసీసి రాష్ట్ర ప్రతినిధి అంజనేయుల గౌడ్ మాట్లాడుతూ స్టానిక ఎమ్మెల్యే మరియు సంబంధిత అధికారులు కుమ్మక్కై ఎలక్ట్ పోలీ చేసి గెలిచిన జ్యోతి సురేష్ నాయక్ పుట్టిన తేదీ సర్టిఫికెట్ చెల్లదని అందులో చిన్న వయసు ఉందని తొలగించి ఎస్సి కోటాలో ఎన్ను ఎదవని అగ్రవర్ణాలకు ఇవ్వాలని అనుకున్నారు. కాని చివరికి న్యాయం మా వైపు ఉంది కాబట్టి మళ్లీ ఎంపీపీ భాద్యతలు తీసుకొవడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో టీపీసీసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజిరెడ్డి రవీందర్ రెడ్డి నర్సాపూర్ బ్లాక్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ రిజ్వాన్ ఖాయి మండల కాంగ్రెస్ ప్రెసిడెంట్ మల్లేశం కొల్చారం మండల కాంగ్రెస్ ప్రెసిడెంట్ మల్లేశం గౌడ్ హత్నూర మండల అధ్యక్షులు కిష్టయ్య సీనియర్ కాంగ్రెస్ నాయకులు త్రీనివాస్ గుప్తా నర్సాపూర్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు డి. అంజనేయులు గౌడ్ రుస్తుంపేట ఎంపీటీసీ అశోక్ మెదక్ జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రాము గౌడ్ రుస్తుంపేట్ సర్పంచ్ రాజు నర్సాపూర్ మండలం ఉప సర్పంచ్ ఫోరం అధ్యక్షులు అశోక్ గౌడ్ నర్సాపూర్ మండల్ మైనార్టీ కాంగ్రెస్ అధ్యక్షులు అజ్జక్ ఎన్ ఎస్ యు ఐ మజీద్ యూత్ కాంగ్రెస్ వృత్తిగా ఎక్సటికి విరసౌరాయిలేనన్నారు.జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ దేశంలో ప్రజలందరికీ సమాన న్యాయం అవసరమని భావించి అణగారిన వర్గాలకు చేయూతనందించారని జ్యోతిరావు పూలే ఆశయ సాధనకై అందరము శ్రమిద్దామని పూలే ఆలోచనల సిద్ధాంతాలు నేటి తరానికి అదర్శం అని కొనియాడారు.

## జాన్కంపేట్ బస్టాండ్ లోనికి బస్సులు రావడం సంతోషకరం

**ఎడపల్లి, ఏప్రిల్ 11 (యుదార్థవాది):** ఎడపల్లి మండలంలోని మేజర్ గ్రామమైన జాన్కంపేట్ లోఆర్టీసీ బస్టాండ్ శీటీ:13/10/1988 లో నిర్మించారు. అయితే ఇట్టి బస్టాండ్ కొరకు గ్రామస్తుల సొంత స్థలాలు దాదాపు మూడు ఎకరాలు ఉచిత ఇవ్వగా. అప్పటినుండి బస్టాండ్ లోనికి బస్సులు రావడం వలన గ్రామ ప్రజలతో పాటు కాలేజ్ విద్యార్థులకు, చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు ఇంతగానో ఉపయోగపడింది.జాన్కంపేట్ బస్టాండ్ లోనికి ఆర్టీసీ బస్సులు యధావిధిగా రావాలని బస్టాండ్ అభివృద్ధి చేయాలని కోరుతూ టి ఎన్ ఆర్టీసీ వైర్కర్ బాజిరెడ్డి గోవర్ధన్, బోధన్ ఎమ్మెల్యే మహమ్మద్ షకీల్ ఆమీర్, ఆర్టీసీ ఆర్ ఎమ్ రమాదేవి గారిని స్టాపైటీ వైర్కర్ మిద్దె నరేందర్ డైరెక్టర్లు, గ్రామపంచాయతీ 1వ వార్డు మెంబర్ త్రీమతి మిద్దె స్వరూప మరియు గ్రామ పెద్దలు బందారు లక్ష్మణ్, జక్కుల బాల్ లింగం, బిల్ల సాయిలు, మెమోరండాలు ఇచ్చి మాట్లాడడం జరిగింది. దీనికి వారు స్పందించి ఆర్టీసీ బస్సులు వచ్చే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. హామీ ప్రకారం ఈరోజు జాన్కంపేట్ బస్టాండ్ లోనికి బస్సులు రావడం జరిగింది. పూర్తిగా సహకరించి బస్సులను బస్టాండ్ లోనికి రావడం నా తరపున, స్టాపైటీ డైరెక్టర్ల తరపున గ్రామస్తుల అందరి తరపున ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్టాపైటీ డైరెక్టర్ మిద్దె నరేందర్, స్టాపైటీ మాజీ డైరెక్టర్ బందారి లక్ష్మణ్, మాజీ ఎంపీటీసీ జక్కుల బాల్ లింగం, స్టాపైటీ డైరెక్టర్లు ధారం సాయిలు, ఓర్సు సాయిలు, బందారి లక్ష్మణ్, బిళ్ళ సాయిలు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# మాస్టర్ ప్లాన్ పనులను వేగవంతం చేయండి

### మేయర్ శిరీష, కమిషనర్ హరితతో కలిసి ఎమ్మెల్యే భూమన పరిశీలన

**తిరుపతి, ఏప్రిల్ 11 (యుదార్థవాది):** తిరుపతి తాతయ్యగుంట మాస్టర్ ప్లాన్ రోడ్డు పనులను మంగళవారం సాయంత్రం తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి, తిరుపతి నగరపాలక సంస్థ మేయర్ డాక్టర్ శిరీష, కమిషనర్ హరిత, డిప్యూటీ మేయర్ భూమన అభినయ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భూమన అధికారులతో మాట్లాడుతూ మే మొదటి వారంలో తాతయ్యగుంట గంగమ్మ ఆలయ తిర్థోద్ధరణ పనులు పూర్తి చేసుకొని ప్రారంభిస్తామని తెలిపారు. ఈ తాతరకు అనేక ప్రాంతాల నుండి పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొంటారనే విషయాన్ని ప్రస్తావిస్తూ, ఆలోపు గంగమ్మగుడి మాస్టర్ ప్లాన్ రోడ్డు పూర్తి కావాలన్నారు. గాంధీ విగ్రహం నుండి గ్రాండ్ థీయేటర్ రోడ్డు చివర వరకు 60 అడుగులతోనూ, అక్కడి నుండి గంగమ్మగుడి వైపుగా కుదా సర్కిల్ వరకు 40 అడుగుల రోడ్డుగా వెడల్పు చేసే పనులను వేగవంతం చేయాలన్నారు. ఎన్నో సంవత్సరాలుగా కుంచించుకు పోయిన రహదారిని విశాలం చేయడం వలన నగర ప్రజలకు, గంగమ్మ జాతర ఉత్సవాల నిర్వహణకు అనుకూలంగా పుంటుందన్నారు. అనంతరం గంగమ్మ ఆలయంలో జరుగుతున్న పనులను పరిశీలిస్తూ తగు సూచనలు ఎమ్మెల్యే భూమన జారీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ సునీత, సూపరింటెండెంట్ ఇంజనీర్ తిరుమాలిక మోహన్, ఎంతశ చంద్రశేఖర్, డిఈ దేవిక, అసిస్టెంట్ సిటీ ప్లానర్లు బాలసుబ్రహ్మణ్యం, షణ్ముగం, కార్పొరేటర్లు దొడ్డారెడ్డి ప్రవళ్ళిక రెడ్డి, కోటేశ్వరమ్మ, రూది కుమారి, అనీష్, మోహనకృష్ణ యాదవ్, హనుమంత నాయుక్, బోకం అనీల్, వైసిపి నాయకులు దొడ్డారెడ్డి సిద్దారెడ్డి, దొడ్డారెడ్డి మని శేఖర్ రెడ్డి, తొండమనాటి వెంకటేష్ రెడ్డి, ఉదయ్ వంశీ పాల్గొన్నారు.

# కేసులు పెట్టిస్తున్న కార్పొరేటర్ భర్త

### గోల్కొండ బిఆర్ఎస్ పార్టీ నేతల ఆరోపణ

**గోల్కొండ, ఏప్రిల్ 11 (యుదార్థవాది)** గోల్కొండ డివిజన్ లో జరుగుతున్న ఏలాంటి అభివృద్ధి కార్యక్రమాలకైనా, బస్తి పర్యటనల కైనా తమను కార్పొరేటర్ దూసరి లావణ్య గౌడ్ పిలవడంలేదని డివిజన్ బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఆరోపించారు. మంగళవారం గోల్కొండలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో డివిజన్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఆర్మీ బాబు, భూపతి లక్ష్మణ్, ఎడపాక రాము, పల్లవి, ఉమా, లక్ష్మి, సుధారు, ధనలక్ష్మి, రాజ్యలక్ష్మి, కొమ్ము శీను, మహేష్ గౌడ్, నర్సింగ్ యాదవ్, సురేష్ గౌడ్, లింగం యాదవ్, అంబటి రవి, భరత్ ముదిరాజ్, సతీష్ కుమార్ తదితరులు మాట్లాడారు. ప్రజల మనిషిగా పేరొందిన ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ పై కార్పొరేటర్ భర్త త్రీనివాస్ గౌడ్ తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని వారు పేర్కొన్నారు. డివిజన్ అభివృద్ధి కోసం తాము కార్పొరేటర్ మాట్లాడదమంటే అసి అందుబాటులో ఉండడం లేదని, కనీసం తమ వర్డ కార్పొరేటర్ ఫోన్ నెంబర్ కూడా లేదని వారు ఆరోపించారు. డివిజన్ లో ఉన్న సమస్యలను పరిష్కరించమని అడిగితే, వారిని కార్పొరేటర్ భర్త బెదిరిస్తున్నారని, కేసులు పెట్టిస్తున్నారని వారు తెలిపారు. ఇక్కడి పరిస్థితి చూస్తుంటే కార్పొరేటర్ ఎవరో తమకు ప్రజలకు అర్థం కావడం లేదని వారు పేర్కొన్నారు. బిఆర్ఎస్ పార్టీ అనేది ఒక కుటుంబం అని, సమస్యలు వస్తే అందరం కూర్చుని సామరస్యంగా పరిష్కరించుకోవాలని, రవ్వ కెక్క వర్డని వారు హితవు పలికారు. ఏ విషయమైనా టిఆర్ఎస్ పార్టీ అధిష్టానం వర్డ చర్చించి సమస్యలను పరిష్కరించుకోవాలని,రానున్న ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని అందరం కలిసి కట్టుగా పని చేయాలని వారు కోరారు.

## పట్టపగలే దొంగల బీభత్సం

**దేవరుప్పుల, ఏప్రిల్ 11 (యుదార్థవాది):** దేవరుప్పుల మండలం మాధవపురం గ్రామంలో పట్టపగలే దొంగలు రెచ్చిపోయారు. గ్రామానికి చెందిన సుంకరి సోమయ్య అనే కుటుంబీకులు ఉపాధి హామీ పనికి వెళ్ళిన తర్వాత ఇంట్లో ఎవరు లేనిది చూసి దొంగలు ఇంట్లో కి చొరబడి రూ.4 లక్షల నగదు, 3 తులాల బంగారం అపహరించారు. భూమి కొందాం అని దాచిపోట్టుకున్న డబ్బులు పోయే సరికి బాధితులు కన్నీరుమున్నీరు అవుతున్నారు. ఘటనకు సంబంధించి ఇంకా పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## అంబేద్కర్ విగ్రహానికి లక్ష విరాళం

**దేవరుప్పుల, ఏప్రిల్ 11 (యుదార్థవాది):** దేవరుప్పుల రాజ్యాంగ సృష్టికర్త 'డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్' ఆశయ స్ఫూర్తితో ప్రతి ఒక్కరు ముందుకు సాగాలని 'యువ నాయకుడు బబ్బూరి శ్రీకాంత్ గౌడ్'అన్నారు.ఐదుగు బదుగు బలహీన వర్గాల ప్రజలకు అపదలో అండగా నిలిచే శ్రీకాంత్ గౌడ్ మండలంలోని ధర్మపురం గ్రామానికి చెందిన పలువురు మంగళవారం మండలంలోని పెద్దమడారం గ్రామంలో శ్రీకాంత్ గౌడ్ స్నగ్నంలో వారిని కలిసి అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు సహాయ సహకారం అందించాలని కోరగా వెంటనే స్పందించిన యువ నాయకుడు శ్రీకాంత్ గౌడ్ విగ్రహ ఏర్పాటుకు లక్ష రూపాయల విరాళం అందించారు.అదిగిన వెంటనే సహాయ సహకారం అందించిన శ్రీకాంత్ గౌడ్‌కు ధర్మపురం గ్రామస్తులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కారుపోతుల త్రీనివాస్ గౌడ్, గ్రామ రైతు కోఆర్డినేటర్ ఆకవరం పెద్దారెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి రింక రవి, మండల పార్టీ ఉపాధ్యక్షుడు నల్ల ఉమేష్, పిపిఏసిఎస్ డైరెక్టర్ ఇమ్మడి సతీష్, గ్రామ పార్టీ అధ్యక్షుడు బందారి రాములు, మాజీ ఎంపిటిసి జోకు బిక్షపతి, గ్రామ ఉపసర్పంచ్ మాసుపాటి వెంకటేష్, నాయకపు శేఖర్, ఎల్లయ్య, వంగాల చిరంజీవి, యాకన్న, చంద్రగిరి సంపత్, నాయకపు త్రీనివాస్, బబ్బూరి రవి, గోరిపెల్లి సంపత్, తదితరులు పాల్గొన్నారు.

## కురవిలో పూలే జయంతి వేడుకలు

**కురవి, ఏప్రిల్ 11 (యుదార్థవాది):** జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. పార్టీ అధ్యక్షులు నారాయణ రాజేందర్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ఈ కార్యక్రమంలో ఎస్సి సెల్ మహాబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు గొల్లపల్లి రజనీకాంత్ మాట్లాడుతూ దళిత అభ్యున్నతికి పాటుపడి బడుగు బలహీన వర్గాల ప్రజల హక్కుల కోసం పోరాడిన మహిరీయుడు అని ప్రజల కోసం తన జీవితాన్ని ధారపోసిన మహాత్మా సామాజిక ఉద్యమకారుడు అని కొనియాడారు. మహిళల కోసం వారి జీవితాలను అనుసరణలు రూపుమాపేందుకు పోరాడే గొప్ప సంఘసంస్కర్త, మహత్మ జ్యోతిరావు పూలే అని అన్నారు .ఈ సందర్భంగా ఆయనకు ఘన నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో తల్యాతండా గ్రామ అధ్యక్షుడు బాతోత్ రమేష్, సీనియర్ నాయకులు బదిత ప్రభునాథ్,పిరియాల లక్ష్మయ్య, తరాల వీరభద్రం, లాలా,దిన్సుల గణేష్,తరాల వీరభద్రం, కామిడ్ల ఆనందం,మండల రాంచంద్రు,మేన కనకయ్య,బాతోత్ చందు, కోర్ల అనిల్,రాయల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## జ్యోతిరావు పూలే విగ్రహంకు నివాళులు అర్పించిన మోర్తాడ్ బిజెపి నాయకులు

**మోర్తాడ్, ఏప్రిల్ 11 (యుదార్థవాది) :** సామాజిక విప్లవ జ్యోతి జ్యోతిరావు పూలే గారి 197 వ జయంతి సంద ర్భంగా మోర్తాడ్ భారతీయ జనతా పార్టీ శాఖ ఆధ్వర్యంలో పూలమాలతో మహనీయునికి ఘనంగా నివాళులర్పించడం జరిగింది, ఇట్టి కార్యక్రమంలో పుప్పాల నరేష్ మాట్లాడుతూ, మహిళ విద్య అభ్యున్నతికి పాటుపడినటువంటి మహనీయుల వారి సతీమణి సైతం వారి జీవితాన్ని పూర్తిగా మహిళల అభివృద్ధికై విద్యకై జీవితాన్ని అర్పితం చేసిన మహనీయులు, బదుగు బలహీన వర్గాల అభ్యున్నతికి పాటుపడినటువంటి ధీనజన బాంధవుడు, సమ సమాజ స్థాపనలో భావితరాలకు నిత్య స్ఫూర్తి ప్రదాతగా నిచిన మన మహత్మ జ్యోతిరావు పూలే గారి జయంతి సందర్భంగా వారి ఆశయాలను సంకల్పాన్ని యువత ఆచరణలో పెట్టే దిశగా వారిని వారి జీవితాన్ని స్ఫూర్తి గా తీసుకోవాలని అలాంటప్పుడే వారి నిజమైన జన్మదిన వేడుకలు జరుపుకున్న వాళ్లమైతామని అన్నారు,ఇట్టి కార్యక్రమంలో మండల అధ్యక్షులు పుప్పాల నరేష్, ఉపాధ్యక్షులు కుంట త్రీనివాస్ రెడ్డి, ఎంపీటీసీ వడ్డేపల్లి ప్రశాంత్, మాజీ ఎంపీటీసీ ఎమ్మాజీ మురళి గౌడ్, భోగ దేవేందర్, ఎలేటి సాయన్న, కోరం ప్రకాష్, గంగారెడ్డి మోహన్ శేఖర్ రెడ్డి గంధం రాజేందర్, మురళి, బోనగిరిగణేష్ తదితరులు పాల్గొన్నారు.

**రామంతపూర్, ఏప్రిల్ 11 (యుదార్థవాది)** రామంతపూర్ బొడ్రాయి (నాభి శిల) విగ్రహ సప్తమ వార్షికోత్సవ కార్యక్రమంలో భాగంగా బోనాలు సమర్పించే కార్యక్రమానికి హాజరైన ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు వెంకట్‌రెడ్డి, గడ్డం రవికుమార్, గరిక సుధాకర్, లేతకుల రఘుపతి రెడ్డి, సర్వ బాబు యాదవ్, పల్లురి దయాకర్ రెడ్డి కంచర్ల సోమిరెడ్డి మేకల ముత్యంరెడ్డి వేములు సంతోష్ రెడ్డి, నందికంటి శివ, సురం శంకర్, చాంద్ పాషా, కొంగల బ్రహ్మేందర్, జెనివి రాజు, నాగిరెడ్డి, ప్రశాంత్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## మహిళల కోసం పోరాడిన తత్వవేత్త

### పూలే నివాళులు అర్పించిన కార్పొరేటర్ కళ్లెం

**హాయత్ నగర్, ఏప్రిల్ 11 (యుదార్థవాది)** సాంఘీక విప్లవకారుడు సంఘ సంస్కర్త దేశంలో అన్ని వర్గాల ప్రజలకు విద్యా విజ్ఞానాన్ని అందించిన తొలితరం సామాజిక విప్లవకారుడు మహాత్మా జ్యోతీబా పూలే ఆని కార్పొరేటర్ కళ్లెం కొనియాడారు. నూతా తొంబై ఆరోవ జయంతి. జయంతిని ఘనంగా నిర్వహించిన హయత్ నగర్ డివిజన్ లోని అన్ని వర్గాల ప్రజలు పలు పార్టీల నేతలు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ భారత దేశంలో కుల దూర అహంకారపు ప్రభావం పెద్దగా లేకపోవచ్చు, గడచిన ఇరవైయవ శతాబ్దంలో కులం పేరుతో బడుగు బలహీన వర్గాల ప్రజలు వర్ధించరాని హింసనీ అణిచివేతలకు గురైయ్యారన్న వక్తలు. ఈ కార్యక్రమంలో భాజపా మల్కాజ్గిరి పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ బందారి భాస్కర్ దళిత సంఘాల నాయకులు ఎర్ర రవీందర్ పారంద స్వామి జిల్లా ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి పారంద మహేష్ జిల్లా కార్యవర్గ యాదగిరి గౌడ్ డివిజన్ ప్రధాన కార్యదర్శి గోవింద చారి నాయకులు ఎర్రవెలి సత్యనారాయణ యువ మోర్చా అధ్యక్షులు ఎర్ర ప్రేమ్ భరత్ సాయి తదితరులు పాల్గొన్నారు.

## దర్గాలో కార్తీక్ రెడ్డి ప్రార్థనలు

**పహాడీషరీఫ్, ఏప్రిల్ 11 (యుదార్థవాది)** మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని జల్పల్లి మున్సిపాలిటీ పహాడి షరీఫ్‌లో గల దర్గాను పహిల్వాన్ మాసంలో బీఆర్ఎస్ నాయకుడు పల్లోళ్ళ కార్తీక్ రెడ్డి సందర్శించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు.యువ నాయకుల వెంట మహేశ్వరం నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షులు కైసర్ బామ్, ముస్సివల్ మైనర్ వైస్ర్ యూసఫ్ పటేల్,కౌన్సిలర్ కె.లక్ష్మీనారాయణ, ముస్సివల్ టీసీ సెల్ అధ్యక్షులు నిరంజన్ నేత,డైనమిక్ లీడర్ యంజాల అర్జున్,వెన్నం రాజేష్,సీనియర్ నాయకులు అబ్దుల్ రావూఫ్ భాయ్,సాకిర్ భాయ్, యంజాల శ్రీధర్,మన్నన్ భాయ్,అరుఱ్ ముదిరాజ్, సురేష్ ముదిరాజ్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## మహాత్మునికి నివాళులర్పించిన కాలేరు

**అంబర్ పేట, ఏప్రిల్ 11(యుదార్థవాది)** అంబర్ పేట డివిజన్ అలీ కేఫ్ చౌరస్తాలో నిర్వహించిన మహాత్మ జ్యోతిబాపూలే 197వ జయంతి వేడుకలలో ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, కార్పొరేటర్ ఇ.విజయ కుమార్ గౌడ్ లు పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు జ్యోతిబాపూలే విగ్రహానికి పూలమా లవేసి నివాళు లర్పించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ మహాత్మా జ్యోతిబా పూలే ఆశయాలను యువత అడుగుగా తీసుకోవాలని ముందుకు సాగాలన్నారు. సంఘసంస్కర్తగా పూలే యావత్ జాతికి ఎనలేని సేవలు అందించారని కొనియాడారు.

## అణగారిన వర్గాల ఆశాజ్యోతి

### మాజీ మంత్రి సి.కృష్ణ యాదవ్

